



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 194 | ది.5-10-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## తిరుమల చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**తిరుమల,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మో త్సవాల సందర్భంగా శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టి టి డి అదనపు ఈ ఓ.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు



**తిరుమల,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన శుక్రవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకట చౌదరి స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు ఆశీర్వదించారు. టీటీడీ ఈఓ ముఖ్యమంత్రి గారికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. టిటిడి అధికారులు పాల్గొన్నారు

## పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తాం - చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**విజయవాడ, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మరియు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పీలా గోవింద సత్యనారాయణ ఏపీయూఎఫ్ఐడిసి ఆఫీసులో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఏపీయూఎఫ్ఐడిసి ప్రధాన లక్ష్యం పట్టణ ప్రాంతాల్లో త్రాగు నీరు, పారిశుద్ధ్యం మరియు పార్కుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వివిధ పట్టణాభివృద్ధి పథకాల ద్వారా నిధులను సమీకరించి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్ లకు ఆ నిధులను అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమృత్ పథకం మరియు అర్బన్ వాటర్ సప్లై ఇతర మౌలిక సదుపాయాల కల్పన పథకాల కింద ఏపీయూఎఫ్ఐడిసి ప్రభుత్వ నిధులను దశలవారీగా ఆయా మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాల ప్రధాన ఉద్దేశం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పట్టణాలలో త్రాగు నీరు మరియు మెరుగైన పారిశుద్ధ్య వసతులను కల్పించడమే లక్ష్యమన్నారు. ఆయా పథకాలకు సంబంధించిన నిధులు సకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మరియు ఇతర ఏజెన్సీల నుండి సమీకరించడంలో నా వంతు కృషి చేసి, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా పాటుపడతానన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆశయం ప్రతి ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలనే బృహత్తర కార్యక్రమంలో నా వంతు పాత్ర పోషించి పట్టణ ప్రజలందరికీ రక్షిత మంచినీటి సదుపాయం మరియు మెరుగైన జీవన విధానాన్ని కల్పించటానికి కృషి చేస్తానన్నారు. తొలుత రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన నాయకులు, అభిమానుల మధ్య చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ హరినారాయణ, గాజువాక ఎమ్మెల్యే మరియు టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్య చౌదరి, శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి, తదితరలు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా రవినాయుడు

● రవి నాయుడు కష్టానికి దక్కిన గౌరవం .. మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను ఈ స్థాయికి ప్రోత్సహించి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా అనిమిని రవి నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా ప్రాంగణ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. బాధ్యతతో ముందుకు సాగుతానని ఈ గౌరవం నాతో భాగస్వాములైన వారందరికీ దక్కిన గౌరవమాని చైర్మన్ తెలిపారు. తన వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక పక్కన అవినీతిపై ఉక్కు పదం మోపుతూ మరో పక్కన క్రీడల అభివృధికి పాటుపడతానని, అదేవిధంగా ఎవరైతే క్రీడారంగంలో రాణించలేక ఇబ్బంది పడుతున్నారో వాళ్లందర్నీ గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి లో ముందుకు సాగేలా మంచి శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతిభావంతులను వెలికి తీస్తామని శాప్ చైర్మన్ తెలిపారు. ప్రతి సోమవారం శాప్ కార్యాలయంలో విధిగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.

**రవి నాయుడు కష్టానికి దక్కిన గౌరవం.. మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

కార్యకర్తలు అందరు సమిష్టి కృషివల్లనే తాము ఈ స్థాయిలో ఉన్నామని అందరు సమానమేనని మంత్రి తెలిపారు. రవి నాయుడు కష్టానికి దక్కిన గౌరవం ఇదని తెలుగుదేశం పార్టీ కోసం ఎవరైతే కష్టపడ్డారో వాళ్లకు మంచి అవకాశాలు ఉంటాయని, దానిని రవినాయుడు రుజువు చేసాడని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి అన్నారు. సియం చంద్రబాబునాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు నాయకత్వంలో ఈ ఐదు సంవత్సరాలు కూడా మన నాయకులు ఇద్దరికీ మంచి పేరు తెచ్చే విధంగా పార్టీని అలాగే ప్రభుత్వాన్ని కూడా ముందుకు తీసుకునిపోయే విధంగా అందరం కలిసికట్టుగా పని చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. యువనాయకులు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అండదండగా ఉంటూ సుమారు 200 రోజులు ఆ కార్యక్రమాన్ని ఎండా వాన కూడా లెక్క చేయకుండా రవి పనిచేశారని, కాబట్టి ఈ రోజు ఆయనకింత గౌరవం దక్కిందని అదే విధంగా తనకు రాయచోటి నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి చిన్న వయసులోనే మంత్రి పదవి ఇవ్వడం అనేది కేవలం సియం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇచ్చిన గౌరవమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎండీ గిరిష, మంత్రి కొల్లురవీంద్ర,తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్. ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ , పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సిట్ ఏర్పాటుకు సుప్రీం ఆదేశం

● తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వివాదం



**న్యూఢిల్లీ,,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉండాలని సూచించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. "మొత్తం అంశాన్ని పరిశీలించాను. సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. వచ్చిన ఆరోపణల్లో నిజం ఉంటే ఆమోదయోగ్యం కాదు. తిరుమల శ్రీవారికి దేశవ్యాప్తంగా భక్తులున్నారు. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది" అని చెప్పారు. అనంతరం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## ప్రశాంతం గా ముగిసిన రెండవ రోజు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

**విజయవాడ, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో భాగంగా రెండవ రోజు తెలుగు, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్స్ విభాగంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలలో 18906 మందికి గాను 16430 మంది అభ్యర్థులు అనగా 86 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 37సెంటర్లలో జరిగిన స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 5940 మందికి గాను 5053 మంది అనగా 85. 07 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 65 సెంటర్లలో జరిగిన స్కూల్ అసిస్టెంట్స్ ఇంగ్లీష్ పరీక్షలకు 12960 మందికి గాను 11377 మంది అనగా 87. 78 శాతం మంది హాజరయ్యారు. రెండవ రోజు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతం గా ముగిసాయి. రేపు ఇంగ్లీష్ మరియు హిందీ స్కూల్ అసిస్టెంట్స్ ఉపాధ్యాయులకు అర్హత పరీక్షలు జరగనున్నాయి అని ఏపీ టెట్ కన్వీనర్ ఎం.వి. కృష్ణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు .

## క్రికెట్ అభిమానులకు అసౌకర్యం కలగవద్దు


● టీ 20 మ్యాచ్ నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ● ఈ నెల 12న ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో భారత్ బంగ్లాదేశ్ జట్ల మధ్య టీ20-2024 క్రికెట్ మ్యాచ్




**హైదరాబాద్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న టీ 20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసిపిలు, జిహెచ్ఎంసి, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి మరియు హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ , హెచ్ సి ఎ ప్రెసిడెంట్ జగన్మోహన్రావు, హెచ్ సిఎ వైస్ ప్రెసిడెంట్ దల్జీర్ సింగ్, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అడిషనల్ డిసిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మరో 14 వేల పెండింగ్ ఖాతాల్లో ఆర్థిక సాయం జమ

● బ్యాంకు ఖాతాల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించింది.
● కలెక్టరేట్ లో సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం.
● అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రభుత్వ సహాయం అందుతుంది.
● ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
● జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పరిహారానికి సంబంధించి బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల పెండింగ్ లో ఉన్న 18 వేల కుటుంబాలకు గాను 4 వేల కుటుంబాలు ఇప్పటికే ఖాతాలను సరిచేసుకోవడం వల్ల పరిహారం అందిందని.. మిగిలిన 14 వేల కుటుంబాలకు సంబంధించి ఖాతాలను సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వమే పరిష్కరించిందని.. వీరికి రెండు రోజుల్లో పరిహారం అందుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాతా మనుగడలో లేకపోవడం, మరణించిన వారి పేరిట ఉండడం, మైనర్ పేరిట ఉండడం తదితర కారణాలవల్ల 14 వేల కుటుంబాల కు పరిహారం అందజేయడంలో ఇబ్బంది ఎదురైనట్లు గుర్తించి వాటిని 179 సచివాలయాల కార్యదర్శులు ఆయా కుటుంబాలను సంప్రదించి సరిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిహారం కోసం కలెక్టరేట్లో సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అర్హత ఉన్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకూడదు...

● తేమశాతం, గోనేసంచుల విషయంలో రైతుకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదు.. ● ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి





**ఏలూరు, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకూడదని రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, పౌర సరఫరాల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోను రైస్ మిల్లును సంప్రదించవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతం విషయంలో ఒకేసారి తేమ కొలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఆయా రైతు సేవాకేంద్రాలవద్ద టెక్నికల్ అసిస్టెంట్ తో పాటు మిల్లర్ల అసోషియేషన్ తరపున ఒకరిని ఉంచాలన్నారు. ధాన్యం రవాణాచేసే ప్రతి లారీలో ఖచ్చితంగా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలన్నారు. గోనేసంచుల సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్ల దగ్గరకు రైతులు వెళ్లే అవకాశం కానీ, బ్రతిమలాడే పరిస్థితి కానీ రాకూడదని ఆయన స్పష్టం చేశారు. రైతు గోనెసంచులు గానీ, హమాలీలు గానీ, రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ లెక్కలప్రకారం ఆ పైకం నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గోనెసంచుల విషయంలో రైస్ మిల్లులవద్దే వాటన్నింటిని పరిశీలించి సరైన రీతిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే 7 లక్షల గోనెసంచులు అందుబాటులో ఉంచామన్నారు. గోనెసంచుల వినియోగానికి ఒక సంచికి(40 కేజిలు) రూ. 3.39 మరియు హమాలీ చార్జీలు క్వింటాకు రూ. 17.17కు ప్రభుత్వం రేటు ఆమోదించిందన్నారు. ధాన్యం ఎగుమతి చేసినదగ్గర నుండి రైస్ మిల్లువద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడమైనదన్నారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుకాకుండా జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని రైస్ మిల్లర్స్ ప్రతినిధి ప్రభాకర్, ట్రాన్స్ పోర్టర్స సంఘం ప్రతినిధులు హామీ ఇచ్చారు. సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిఎఫ్ఓ రవీంధ్రదామా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్. రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర శాసనసభను సందర్శించటం సంతోషంగా ఉంది

## –ఆస్ట్రేలియా మంత్రుల ప్రజా ప్రతినిధుల బృందం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 4 (వార్తాప్రభ):**ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రజా ప్రతినిధుల బృందం నేడు తెలంగాణ శాసన సభ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,పి.ఏ.సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ,లేజిస్లేచర్ సెక్రెటరీ డా" నరసింహా చార్యులు ఆస్ట్రేలియా దేశానికి చెందిన మంత్రులు రిచర్డ్ రీయర్డాన్,బ్రాండ్ బట్టిన్ ను ఘనంగా సన్మానించారు. శాసన మండలి ఛైర్మన్,డిప్యూటీ ఛైర్మన్,పి.ఏ సి ఛైర్మన్ తదితరులు స్వయంగా ఆస్ట్రేలియా ప్రజా ప్రతినిధుల బృందానికి తెలంగాణ శాసన సభ,శాసన మండలి సభ మందిరాలను చూపించి,అన్ని విషయాలను వివరించారు.పీ.ఏ.సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆస్ట్రేలియా మంత్రులకు సచివాలయం ను స్వయంగా దగ్గరుండి చూపించి,అన్ని వివరాలను వివరించడం జరిగినది.ఈ సందర్భంగా ఆస్ట్రేలియా దేశానికి చెందిన మంత్రులు రిచర్డ్ రీయర్డాన్,బ్రాండ్ బట్టిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లేజిస్లేచర్ సభలను చాలా గొప్పగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.లేజిస్లేచర్ కి సంబంధించిన చాలా విషయాలను తెలుసుకున్నమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రా శాసన సభ కార్యాలయాన్ని మరియు సచివాలయం ను సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు,పృథ్వి గాంధీ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,రామారావు, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లో కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కూన రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కుత్బుల్లాపూర్ గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీరాములు గౌడ్, మద్దెల జైరాజ్ గౌడ్, కూన సుధాకర్ గౌడ్, బాస్పల్లి వ్యాస్ గౌడ్ , కూన శ్రవణ్ గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్ , మద్దెల మధు గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ లో "ఆగ్రా మిఠాయి వాలా" ప్రారంభం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో రామ్ విలాస్, రాహుల్, రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఆగ్రా మిఠాయి వాలా" స్వీట్ హౌస్ ను శుక్రవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ "అంగూరి పేట" వంటి మిఠాయి రుచులను కుత్బుల్లాపూర్ ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన "ఆగ్రా మిఠాయి వాలా" వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కుంటి మల్లేష్, ఆటో బలరాం, యేసు, నదీం రాయ్, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, రాములు యాదవ్, అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు అధైర్య పడవద్దు

### పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ అక్టోబర్ 4 (వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, ఎవరు ఆందోళన చెందవద్దని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం కానం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మన ప్రియతమ నాయకురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి , ఆరోగ్యం పట్ల ప్రజలు ఎవ్వరు, అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ అపోలో హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ ఆరోగ్యంగా ఉన్నారు, మరి కొద్ది రోజుల్లో, యధావిదంగా ప్రజాక్షేత్రంలోకి వచ్చి అవిశ్రామిత సేవకురాలిగా ఆమె సేవా కార్యక్రమాలు కొనసాగిస్తారని తెలిపారు. కావున పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎలాంటి ఆందోళన చెందకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

# పేదోడి మనసెరిగిన నేత మాజీ మేయర్ రవీందరన్న!!

■ మరణానంతర కర్మలు ఒక రూపాయికే రూపకర్త సింగ్ భాయ్ ■ కరీంనగర్ కార్పొరేషన్ సేవలు రామగుండంలో లేక పోవడం సిగ్గుచేటు ■ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి )**పేదోడి మనసెరిగిన నేత కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ రవీందరన్న అని కొనియాడారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగును కరీంనగర్ లోని తన నివాసంలో కలుసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు 20వ డివిజన్ కార్పొరేటర్. అనంతరం కార్పొరేటర్ మీడియాతో తన భావనలను పంచుకున్నారు. మరణానంతర కర్మలు ఒక రూపాయికే రూపకర్త సింగ్ భాయ్ అని ప్రశంసించారు. నాటి సేవలు నేడు సైతం కొనసాగడం అభినందకరమని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ సేవలు రామగుండంలో లేక పోవడం సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదోడి మనసు తెలుసుకొని, గతంలో ఉ న్నటువంటి ఒక రూపాయికి అంత్యక్రియల పథకం తిరిగి కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, నగర మేయర్, మున్సిపల్ కమిషనర్లను ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం "డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ" సేవలు అభినందనీయం-కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 4 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్,గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీలో గల డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో,దాతలు సహాయసహకారంతో, ప్రభుత్వం పాఠశాల పేద విద్యార్థులు కొరకు కొనుగోలు చేసిన నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ,సామాజిక బాధ్యతతో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ పేద పిల్లలు కోసం ఎంతో సేవా చేస్తూ ఉందని అన్నారు.డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలు శ్రీమతి సీహెచ్ అరుణ గత కొన్ని సంవత్సరాలనుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ,సామాజిక స్పృహతో, బాధ్యతతో ఎనలేని కృషి చేస్తూ ఉన్నారని కొనియాడారు.డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలైన శ్రీమతి సీహెచ్ అరుణ నిర్మాణం దశలో ఉన్న భవనాలు దగ్గర ఉన్న చదువుకొని పేద పిల్లలు, పూరి గుడిసెలలో చదువుకోలేని పేద పిల్లలను గూర్చి తెలుసుకొని, వారి తల్లిదండ్రులను ఒప్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, తన సొంత భవనంలో ఉదయం పూట వారికీ అల్పాహారం పెట్టించటం, మధ్యాహ్నం వారికీ భోజనం పెట్టించటం,సొంతంగా ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసి, పాఠశాలలకు పంపించటం, తిరిగి వారికీ సాయంత్రం పూట తన సొంత భవనంలో ఆసక్తి ఉన్న చదువుకున్న,చదువుకుంటున్న గ్రాడ్యుయేట్స్ విద్యార్థులచే, సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ లను వాలంటీర్స్ గా తీసుకోని పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పించటం లాంటి మహోన్నత సేవా చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అరుణ కుటుంబంలో ఉన్నత విద్యను అభ్యసించిన పెద్ద కొడుకు,కోడలు ఉన్నతమైన కార్పొరేట్ హాస్పిటల్ లో డాక్టర్స్ గా విధులు నిర్వహిస్తుండగా, రెండవ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మంచి ఉద్యోగం చేస్తూ ఉన్నారని,అటువంటి ఉన్నత చదువులు చదివిన కుటుంబం ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చెయ్యటం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు.నేడు ఉన్న ప్రయివేట్ స్కూళ్ల విద్యార్థులకు సమానంగా, ధీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దటం చాలా గొప్ప విషయంమని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.ఈ సందర్భంగా డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీకు చెందిన పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉ చితంగా పంపిణీ చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ముమ్మలనేని రాజశేఖర్,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్,లయన్స్ క్లబ్ సురేష్, లయన్స్ దేవేందర్ రెడ్డి, ఉ దయ్,డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సభ్యులు,గోకుల్ ప్లాట్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# దేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలి!!

■ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి ■ లోక కళ్యాణార్థం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హెూమం ■ కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**దేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనాలి మాట్లాడుతూ.... రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలుగకుండా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని దుర్గాదేవిని వేడుకున్నట్లు తెలిపారు. సుందర రామగుండంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే తీసుకున్న దీక్ష విజయవంతం అయ్యే విధంగా అమ్మవారి కృప కొనసాగాలి అని కోరుకున్నట్లు తెలిపారు.



# వెలుగు పంచే నల్ల సూర్యులను చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం!!

■ గోల్ మాల్ లెక్కలతో ఫేక్ పబ్లిసిటీ ■ సింగరేణి లాభాల వాటాలో 50 శాతం కోత సిగ్గుచేటు ■ సింగరేణి కార్మికులపై చిత్తశుద్ధి కలిగిన ఏకైక ప్రభుత్వంగా బీఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం నిలుస్తుంది ■ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి )**వెలుగు పంచే నల్ల సూర్యులను చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు రోజులు దగ్గర పడుతున్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సింగరేణి కార్మికుల లాభాల వాటా విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. గోల్ మాల్ లెక్కలతో ఫేక్ పబ్లిసిటీ చేసుకుంటున్న రేవంత్ సర్కార్ సింగరేణి లాభాల వాటాలో 50 శాతం కోత సిగ్గుచేటు అని అన్నారు. సింగరేణి సంస్థకు 2023 24 ఆర్థిక సంవత్సరానికి నికర లాభం 24701 కోట్ల రూపాయలు అయితే కేవలం 796 కోట్ల రూపాయలు కార్మికులకు ఇచ్చి 33 శాతం లాభాల వాటా ఇచ్చామని అబద్ధపు ప్రచారం చేస్తుండడం ఎంతవరకు సబబు అని విమర్శించారు. సింగరేణి కార్మికులపై చిత్తశుద్ధి కలిగిన ఏకైక ప్రభుత్వంగా బీఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం చిరస్థాయిలో కార్మికుల గుండెల్లో నిలిచిపోతుంది అని తెలిపారు. మీడియా సమావేశంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా..

**వేములవాడ, అక్టోబర్ 4: (వార్తా ప్రభ)**అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి ప్రచారం చేపట్టారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని నరేందర్ రెడ్డి తెలిపారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ప్రజా పాలనలో మాట ఇస్తే పక్కాగా చేసుడే!!

■ అభివృద్ధికి అడ్డుగా నిలిచితే తొలగిస్తాం ■ తపనంత పూర్వ వైభవం తీసుకువచ్చి... మోడ్రన్ సిటీగా మార్చడం కోసం ■ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా పాలనలో మాట ఇస్తే పక్కాగా చేసుడే అని రామగుండం ప్రజలకు స్పష్టం చేశారు స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని తిలక్ నగర్ చౌరస్తాలో స్వయంగా ఎమ్మెల్యే ట్రాక్టర్ నడిపి రోడ్డు వెడల్పు నిర్మాణ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... అభివృద్ధికి అడ్డుగా నిలిచితే తొలగిస్తాం అని, నేడు స్వయంగా ట్రాక్టరుతో తానే తొలగించినట్లు తెలిపారు. తపనంత రామగుండం ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి... మోడ్రన్ సిటీగా మార్చడం కోసమే అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే. పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్న సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్, ఇతర సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, ముస్తఫా, నాయకులు ధీటి బాల రాజు, సన్నీ భాయ్, ఉల్లంగుల రమేష్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలనీలకు స్వచ్ఛమైన తాగునీరు!!

■ 20 లక్షల వ్యయంతో రెండు ఆర్.ఓ. వాటర్ ప్లాంటులు ■ ఎమ్మెల్యే ప్రజలకు అంకితం చేయడం శుభ పరిణామం ■ సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి కాలనీలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడం కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ అని సంతోషం వ్యక్తం చేశారు ఆ సంస్థ రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత కుమార్. ఈ మేరకు శుక్రవారం ఆర్జీవన్ ఏరియా పరిధిలోని విట్టల్ నగర్, తిలక్ నగర్ ప్రాంతాలలో 20 లక్షల వ్యయంతో రెండు ఆర్.ఓ. వాటర్ ప్లాంటులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేనేజర్ ఇరువురు మాట్లాడుతూ.... ప్రజా ఆరోగ్యం, శ్రేయస్సు కోసం సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలవడం హర్షించదగిన విషయమని కొనియాడారు. మౌలిక వసతుల కోసం, రోడ్ల నిర్మాణం కోసం సంస్థ అందిస్తున్న సహకారం ప్రశంసించదగినదని తెలిపారు.

## హిందూ సంస్కృతిని, సనాతన ధర్మాన్ని కాపాడుట హిందూ బంధువులందరి బాధ్యత.

■ జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్.



**కూకట్ పల్లి,అక్టోబర్4 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ మరియు బోర్డు కొరకు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన భజన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు, దేవాలయ కమిటీ సభ్యుడు బండారు ప్రసన్నాంజనేయులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సనాతన ధర్మం మరియు హిందూ సంస్కృతిని కాపాడుకోవడం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి హిందూ బంధువులదని,ప్రతి ఒక్కరూ తమ మత ధర్మాన్ని పాటిస్తూ ఇతర మతస్తులను గౌరవించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కొరకై అందరూ మద్దతు ఇవ్వవలెనని కోరారు.అనంతరం కమిటీ సభ్యులందరూ ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్ , పవన్,పులగం సుబ్బు ,వెంకట సాయి,సూర్య,దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కేంద్రపాలిత ప్రాంతంగా తిరుపతి సాధ్యమేనా?

ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెలు, ఫిష్ ఆయిల్, పంది కొవ్వు కలిపారనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతున్నాయి. ఈ అంశం అటు అధికార కూటమి నేతల మధ్య, ఇటు ప్రతిపక్ష వైసీపీ నేతల మధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించింది. దీంతో సిట్ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని నియమించింది. దీంతో ఏపీ ప్రభుత్వం నియమించిన సిట్ విచారణను నిలిపివేసింది. మరోవైపు తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోరారు. ఈ మేరకు ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని తిరుపతిని వాటికన్ సిటీలాగా కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాలని విన్నవించారు. అలాగే లడ్డూ తయారీలో వస్తున్న ఆరోపణలపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 740 మంది క్యాథలిక్కుల కోసం వాటికన్ ప్రత్యేక దేశంగా ఉందని కేఏ పాల్ గుర్తు చేశారు. అలాగే కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తప్పేంటన్నారు. ఈ నేపథ్యంలో కేఏ పాల్ పిటిషన్ హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నోరు మెదపడం లేదు. ఈ నేపథ్యంలో కేఏ పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఈ పిటిషన్ పై ఎలా స్పందిస్తుదనేది ఆసక్తి రేపుతోంది. సీఎం చంద్రబాబు 100 రోజుల పాలన వైఫల్యాల నుంచి డైవర్ట్ చేసేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని లేపారని కేఏ పాల్ తీవ్ర విమర్శలు చేశారు. లడ్డూకు వాడిన నెయ్యి కల్తీపై జూలై నెలలోనే నివేదిక వస్తే సెప్టెంబర్ వరకూ ఎందుకు బయటపెట్టలేదని నిలదీశారు. ఇప్పుడెందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రిని కూడా కలుస్తానని కేఏ పాల్ తెలిపారు. పవన్ కళ్యాణ్ తో పాటూ పలువురు నేతలు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దొంగలే దొంగల్ని విచారిస్తే వాస్తవాలు బయటకు రావన్నారు. అందుకే సీబీఐ విచారణ కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించానన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు తిరుపతి లడ్డూ గురించి మాట్లాడొద్దని కేఏ పాల్ సూచించారు. సిట్ విచారణ వేయడం ఏంటని.. సీబీఐ విచారణ జరగాలని కోరారు. లడ్డూ కల్తీ జరగలేదని.. రాజకీయ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## సామాన్య భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పిస్తున్నాం...

■ ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణ... ■ లోటుపాట్లను సవరించి సంతృప్తికరమైన దర్శన భాగ్యం... ■ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర పండుగ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో వివిధ శాఖల మధ్య కొన్ని సందర్భాలలో సమన్వయం లోపించడం వల్ల తలెత్తిన లోటుపాట్లను గుర్తించి, చక్కదిద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో రెండో రోజైన శుక్రవారం ఘాట్ రోడ్డులోని క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూ లైన్ లో ఉన్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థలను పరిశీలించారు. సాధారణ భక్తులకు మంచినీరు, పసిపిల్లలకు అందజేయాల్సిన వేడి పాలు కూడా సక్రమంగా అందుతున్నాయా అని భక్తులను ప్రశ్నించారు.



కొన్ని సందర్భాలలో కొంతమంది భక్తులు దర్శనంలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. వారి సమస్యలు విని, అధికారులతో దర్శనం ఆలస్యం అయ్యేందుకు గల కారణాలను తెలుసుకున్నారు. సాధారణ రోజుల కంటే శుక్రవారం రోజున భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, కొన్ని సందర్భాలలో భక్తులు సహనంతో వ్యవహరించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతృప్తికరమైన దర్శన అనుభవాన్ని అందించేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ భక్తులకు దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు తలె త్తకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన నేపథ్యంలోనే కొంతమంది ప్రముఖుల కోసం దర్శన సమయాలను నియంత్రించామని వివరించారు. వారు కూడా తమకు కేటాయించిన సమయానికి దర్శనం చేసుకునేందుకు రావాలని సూచించారు. ప్రముఖులను పున్నమి ఘాట్ నుంచి కొండపైకి తెచ్చేందుకు ఏర్పాటుచేసిన వాహనాలలో గుర్తించిన చిన్నచిన్న లోపాలు వెంటనే చక్కదిద్దామన్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వారికి కేటాయించిన సమయంలోనే దర్శనానికి రావాలని సూచించారు. 300 రూపాయలు, 500 రూపాయల టికెట్లు కొనుగోలు చేసిన భక్తులతో కలెక్టర్ మాట్లాడారు. చాలామంది భక్తులు లైన్ వేగంగానే కదులుతోందని తెలిపారు. శని, ఆదివారాలలో పెరగనున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి భక్తుడికి సంతృప్తికర దర్శన భాగ్యం కల్పించడమే అంతిమ లక్ష్యంగా అధికారులకు కృషి చేస్తున్నారన్నారు. లడ్డు విక్రయ కేంద్రాలని డాక్టర్ సృజన పరిశీలించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ అనేది నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. షిఫ్టుల వారీగా ఉద్యోగులు భక్తుల సౌకర్యాలపై సమీక్షిస్తూ... సత్వరదర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జగన్మాతను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాంప్రదాయబద్ధ స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు.

## జగన్మాత అనుగ్రహంతో రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలి

ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), అమ్మవారిని దర్శించుకున్న అమలాపురం ఎంపి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి పై అమ్మవారి ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి వల్ల ఇటీవల సంభవించిన వరద విపత్తు నుంచి ఎన్టీఆర్ జిల్లా వాసులందరూ బయట పట్టారు. వరద విపత్తు కారణంగా కలిగిన నష్టం నుంచి, ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో త్వరగా కోలుకుని ఆర్థికంగా పూర్వస్థితికి రావాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని అమలాపురం ఎంపి జి.ఎం. హరీష్ తో కలిసి దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆశీర్వచన మండపంలో వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ భక్తులందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అనుగ్రహంతో రాష్ట్ర ప్రభుత్వం, తెలుగు రాష్ట్ర ప్రజలందరూ ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇంద్రకీలాద్రి పై అమ్మవారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. దసరా ఏర్పాట్లు అద్భుతంగా నిర్వహించిన అన్ని ప్రభుత్వ విభాగాలను అభినందించారు. ఎంపి జి.ఎమ్.హరీష్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు. సాధారణ భక్తులకు అవసరమైన ఏర్పాట్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదన్నారు. ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని వివరించారు.

## ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం టేకప్ చేస్తుంది!!!

**మచిలీపట్నం అక్టోబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 2వ తేదీ మచిలీపట్నంలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం టేకప్ చేస్తుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకు, కళాశాల పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిధిలో జూనియర్ , డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హై స్కూల్, బీఈడీ, ఐటిఐ, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, గతంలోనే రాష్ట్ర దేవాదాయ శాఖ పరిపాలన పర్యవేక్షణలోనికి తీసుకువచ్చారని, ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్ కలెక్టర్ కు వివరించగా, బైలాస్ తో సహా సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆరా తీశారు. బందరు పోర్టు పనులు ఇప్పటివరకు చేపట్టినవి, చేపట్టవలసిన పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో ఆరా తీశారు. పోర్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో కె చంద్రశేఖర్ రావు, సిపిఓ గణేష్ కృష్ణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, పోర్టు ఈఈ కెవికె పల్లారావు, పబ్లిక్ హెల్త్ అధికారి రాంప్రసాద్, హ్యాండ్లూమ్స్ అధికారి కే సూరిబాబు, బందరు తాసిల్దారు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దర్భేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా దసరా మహోత్సవాలు

■ దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిల్ల జయప్రకాష్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా మహోత్సవాలను శ్రీదర్భేశ్వర స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ దర్భేశ్వర స్వామి వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిల్ల జయప్రకాష్ చెప్పారు.



కొత్తపేట సైకంవారి వీధిలోని శ్రీదర్భేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు ఈ నెల 3వ తేదీ నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయని ఆయన వివరించారు. ప్రతినిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శ్రీ పార్వతి అమ్మవారి అలంకార విశేషాలను వివరిస్తూ ఈ నెల 3 వతేదీన పార్వతి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంతో, 4వ తేదీన శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 5 వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం, 6 వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం, 7వ తేదీన శ్రీ పార్వతి దేవి అలంకారం, 8 వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 9వ తేదీన మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీదేవి అలంకారం, 10 వ తేదీన దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాదేవి అలంకారం, 11వ తేదీన మహర్నవమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారంతో, 12వ తేదీన విజయదశమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారని జయప్రకాష్ వివరించారు. అలాగే 12వ తేదీ ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, రాత్రి ఆరు గంటలకు శమీ పూజ మహోత్సవం, నీరాజన తీర్థప్రసాదాల వినియోగ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన గుత్తి టీడీపీ పట్టణ అధ్యక్షుడు



**ఉండవల్లి అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో గుత్తి టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఏంకే చౌదరి, లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సారథ్యంలో 100 రోజుల్లో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి నారా లోకేష్ కు వివరించారు. మీ సహకారంతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలన్నారు.

## చిన్న పిల్లలు- మిన్న మనసులు



అల్లరికిల వారసులు
భరతమాత సైనికులు
“రేపటి భారత పౌరులు”
అవనిలో చిన్నారులు
సెలయేరుల గలగలలు
తారకమ్మల మిలమిలలు
పసి పిల్లలు ఇంటిలో
కోకిలమ్మ కిలకిలలు
అమ్మ ఒడిలో బాలలు
పరిమళించే మాలలు
సదన గగనంలో సదా
ప్రకాశించే భానులు
పవిత్రమైన హృదయులు
అందాల పసి పిల్లలు
స్వార్థమే దరి చేరని
విశ్వ మానవ ప్రేమికులు

**-గద్వాల సోమన్న**
9966414580

## బెజవాడ కనక దుర్గమ్మ సన్నిధిలో పంచకర్ల సందీప్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాల సందర్భంగా నగరం అంత సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ బిమిలి ఇన్చార్జి పంచకర్ల సందీప్ శుక్రవారం



అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు ఘనంగా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష హాజరైయ్యారు.

## చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పట్టుచీర గాజులు సమర్పించిన నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా రెండోరోజు శుక్రవారం చిట్టినగర్ లోని నగరాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి దంపతులు పట్టుచీర గాజులు సమర్పించారు. చిట్టినగర్ లో వేంచేసి ఉన్న శ్రీ నగరాల మహాలక్ష్మీ అమ్మవారు దసరా శరన్నవరాత్రులలో రెండవ రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవిగా దర్శనం ఇచ్చారు. శుక్రవారం ఉదయం విజయవాడ నగరం మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి నరేంద్ర అమ్మవారికి పట్టుచీర సమర్పించడం జరిగింది. భాగ్యలక్ష్మి కి ఆలయ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి), సహాయకార్యదర్సులు పోట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకటరావు, కార్యవర్గసభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన ధర్మారావు, బెవర సాయి సుధాకర్, శ్రీమతి పణుకు రమా, శ్రీమతి తమ్మిన సూర్యకుమారి తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.



## ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




**కనిగిరి అక్టోబర్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వం ఇసుక ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో మేము ఉచితంగా రాష్ట్ర ప్రజలకు ఇసుకను సరఫరా చేస్తామని హామీని తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులు అయినా అమలు కావడంలేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు .గత వైసిపి ప్రభుత్వం ట్రాక్టర్ ఇసుక 3500 ఉంటే ప్రస్తుతం తెలుగుదేశం కూటమి హయాంలో 6వేల రూపాయలకు పెరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఉచిత ఇసుకను వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో కార్మికులను, బిల్డింగ్ యజమానులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు కే శంకర్ , ఖాశీం సాహెబ్, వైవి నారాయణ పి రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు , షేక్ మహబూబ్ పీర, రమణయ్య షేక్ నాయబ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కళాజాత



**కలువాయి అక్టోబర్ 04 (వార్తాప్రభ)** డయేరియా మలేరియా డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కళాజాత ఆధ్వర్యంలో మండలంలోని ఉయ్యాలపల్లి గ్రామ పంచాయతీ నందు గ్రామం నడిబొడ్డున రామాలయం సెంటర్లో గ్రామ సర్పంచ్ పరదేశి మరియు పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జానపద కళావేదిక చక్రపాణి కళాబృందం చేత సీజనల్ వ్యాధులపై అవగాహన కళాజాత నిర్వహించడం జరిగింది.నీళ్లతో వచ్చే రోగాల గురించి దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి పరిసరాలు పరిశుభ్రత మరియు పర్యావరణం వంటి అనేక అంశాలపై ఆట మాట పాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ గంగా- దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో సామూహిక కుంకుమార్చనలు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద గల శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో శుక్రవారం



సామూహిక కుం కుమార్చ నఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో రెండోరోజు ఆలయ ఉపాసకురాలు తమ్మిన రవీనాఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లోభాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీగాయత్రీ దేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు. మహిళలకు ఎంతో ఇష్టమైన శుక్రవారం ఉదయం వందలాది మంది ముత్తైదువులకు ఈ సామూహిక కుంకుమార్చన లో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి చేతులు మీడియాపూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు అమ్మవారినిదర్శించుకున్నారు. దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చేతులు మీదుగా అన్నదాతలు ప్రారంభించగా వందలాది మంది అమ్మవారి అన్న ప్రసాదాలు ఆరగించారు.

## మర్యాదపూర్వక కలయిక

. **విస్సన్నపేట అక్టోబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల ప్రజా పరిషత్ లో నూతనంగా చార్జి తీసుకున్న చిన్న రాట్నాలను టిడిపి యువ నాయకులు



లలితా రామకృష్ణ జనసేన సీనియర్ నాయకుడు తోట కిషోర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టు శాలువాతో సత్కరించి పౌష్టికాహార ఫ్రూట్ బాక్స్ అందించారు.

# ఏఆర్, స్పెషల్ పార్టీ, హోంగార్డ్స్ సిబ్బందికి దర్బార్ పెరేడ్!!!

## సిబ్బంది యొక్క సంక్షేమమే నా మొదటి ప్రాధాన్యత - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు

**మచిలీపట్నం అక్టోబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, హోంగార్డ్స్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు దర్బార్ పెరేడ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎస్పీ పెరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ సతీష్ కుమార్ చే గౌరవ వందనం స్వీకరించి, అనంతరం ఏఆర్ అడిషనల్ ఎస్పీ(ఇంచార్జ్ అడ్మిన్) ఎస్‌విడి ప్రసాద్, పరేడ్ కమాండర్ తో కలిసి పరేడ్ లో పాల్గొన్న ప్రతి ఒక్క సిబ్బంది యొక్క టర్నోవర్ ను పరిశీలించారు. నీట్ టర్నౌట్ కలిగి ఉన్న సిబ్బందికి రివార్డులు ఇచ్చారు. అనంతరం సిబ్బంది చేసిన పెరేడ్ ను వీక్షించి వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆగస్టు 15 పరేడ్ లాంటి చూడచక్కని పరేడ్ ను నిర్వహించిన ఏఆర్ సిబ్బంది, హోంగార్డ్స్ సిబ్బందిని అభినందించారు. జిల్లాలో ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనలు శాంతి భద్రతల సమస్యల నేపథ్యంలో జిల్లా ఏఆర్, స్పెషల్ పార్టీ హోంగార్డ్స్ సిబ్బంది విశ్రాంతి లేకుండా పని చేసిన తీరు అభినందనీయమని కొనియాడారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం, యోగా, వాకింగ్, జాగింగ్, స్పోర్ట్స్ కోసం కేటాయించాలి. హెల్త్ చెకప్, మెడికల్ క్యాంప్స్ వంటివి ఏర్పాటు చేస్తాం. అందరి జీతం నుండి కొంత నిధులు



ఆరోగ్య భద్రతకు జమ అవుతున్నాయి, కాబట్టి మీకు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినట్లైతే ఆరోగ్య భద్రత ద్వారా చికిత్స తీసుకొని వాటి సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవాలి. ప్రతి ఒక్కరూ తమ తమ సర్వీసు బుక్స్ ను చెక్ చేసుకుంటూ అప్ డేట్ గా ఉంచుకోవాలి. గుడ్ సర్వీస్ ఎంట్రీ, రివార్డ్స్ మరియు ఇంక్రిమెంట్స్ సర్వీస్ బుక్ లో ఎంట్రీ చేయించుకోవాలి. లేని యెడల రిటైర్మెంట్ లేదా ప్రమోషన్ సమయాల్లో ఇబ్బందులు పడాల్సివస్తుంది. క్రమశిక్షణకు మారు పేరు ఆర్మ్డ్ రిజర్వ్. ఏఆర్ సిబ్బంది విధులు అన్నింటికంటే సున్నితమైనవి మరియు క్లిష్టమైనవి. కాబట్టి ముద్దాయి ఎస్కార్ట్ డ్యూటీలు, వీఐపీ మరియు ఇతర డ్యూటీలు నిర్వహించే సమయంలో జాగ్రత్తలు వహించాలి. ఎక్కడైనా క్రమశిక్షణా రాహిత్యం కనబడితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అప్పుడే ఇతరులు ఆ చర్యకు పాల్పడడానికి సాహసం చేయకుండా ఉంటారు. సిబ్బంది యొక్క సంక్షేమమే నా మొదటి ప్రాధాన్యత జిల్లా కార్యాలయంలో సిబ్బంది అందరికీ అందుబాటులో ఉంటాను. మీ యొక్క సంక్షేమం కోసం అన్నీ చర్యలు తీసుకుంటాను. సిబ్బందికి వ్యక్తిగత సమస్యలు ఉంటే రూల్స్ కు లోబడి మన పరిధిలో ఉన్న అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం సిబ్బంది వద్ద నుండి మ్యూచువల్ ట్రాన్స్ఫర్లు, ముద్దాయి ఎస్కార్ట్ డ్యూటీ సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, బార్బర్ షాప్ నవీనీకరణ, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, బందోబస్తు సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జిల్లాల విభజన సమయంలో బదిలీలలో ఏర్పడిన సమస్యలు మరియు పలు రకాలైన సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు





**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని కేంద్ర ఆర్థిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రోహిన్ కొప్పురావూరి దర్శించుకున్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి డిప్యూటీ డైరెక్టర్ రోహిన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి ), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా సందర్భంగా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వారు చెప్పారు. ప్రతినిత్యం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, పోతిన బేసి కంటేశ్వరుడు, పోతిన వెంకట ధర్మారావు, ఈది ఎల్లా రాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి గా దర్శనమిచ్చిన శ్రీ విజయదుర్గా దేవి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని భిమనవారిపేట కొండపైవున్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులు సందర్భంగా శుక్రవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 7:00 గంటలకు గణపతి పూజ 8:00 గంటలకు పుణ్యాహవాచనంపంచగవ్యప్రాసన 11:00గంటలకు కలశ స్థాపన అనంతరం మహిళలచే సామూహికముగా కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. రెండో రోజు అమ్మవారికి కుంకుమార్చన, మంత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారినిదర్శించుకొని వేలాదిమంది భక్తులు అమ్మవారి అనుగ్రహకు పాత్రులై తీర్థప్రసాదాలుస్వీకరించి అమ్మవారి అనుగ్రహకు పాత్రులయ్యారు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటిసుబ్రహ్మణ్యం, చింతలపాటి పవన్ కుమార్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

## శ్రీ బ్రహ్మచారిణి దేవి రూపంలో దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్

### శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో రెండో రోజు పోటెత్తిన భక్తులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్‌ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో గురువారం దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా లాంఛనంగాప్రారంభమైన విషయం తెల్సిందే. పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది దసరా ఉత్సవాలను ప్రారంభించగా ఈ వేడుకల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం దసరా శరన్నవరాత్రిమూత్సవంలో భాగంగా శ్రీ దేవి కరుమారి'అమ్మ వారు శ్రీ బ్రహ్మచారిణి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు అమ్మవారినిదర్శించుకున్నారు. ఓం శక్తి మహాశక్తి నినాదాలతో అమ్మవారి శక్తి పీఠం మార్మోగింది. శుక్రవారం భక్తులు పోటెత్తారు. శక్తి పీఠం ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు చేశారు.వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## సి.వై.ఎఫ్ సేవలు అభినందనీయం- జెసి రాహుల్ మీనా

**కాకినాడ అక్టోబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**యువత పెడద్రోవ పడకుండా వారి కోసం ప్రత్యేకంగా సాంఘిక,సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి గత 27 సంవత్సరాలుగా చెడు వ్యసనాలకు బానిసైన యువతను యువతను సన్మార్గంలో నడిపిస్తూ లండన్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు స్వీకరించడం పట్ల సి.వై.ఎఫ్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు బృందాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా అభినందించారు.సి.వై.ఎఫ్ డైరెక్టర్ మూర్తిరాజు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జెసి ని కలిసి ఈ నెల 6,7,8న కాకినాడ,కుళాయి చెరువు,ఫ్యాబిన్ కన్వెన్షన్ లో జరుగు యువజన మహోత్సవాలు "సెల్ టు హెల్" కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జెసి రాహుల్ మీనా సివైఎఫ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. రక్తదానం పట్ల యువతకు ఇంకా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కో-ఆర్డినేటర్ జాన్ వీక్లీఫ్,స్టేట్ కో-ఆర్డినేటర్ దూది పాల్ శ్రీనివాస్,సి.వై.ఎఫ్ నాయకులు వల్లూరి నానాజీ, తెలుగు రవి,పెండ్యాల బాలు,రమేష్,నిఖిల్, లోకేష్,నదీష్,సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రీ దేవీ అలంకారంలో దర్శనమిచ్చిన బెజవాడ కనకదుర్గమ్మ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రుల రెండో రోజు శుక్రవారం ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక చింతన వెల్లువిరిచింది. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యేందుకు భక్తకోటి చేసిన జయజయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగుతోంది. శ్రీ గాయత్రీ దేవి అలంకృత కనక దుర్గమ్మ అమ్మవారిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకుంటున్నారు. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో క్యూ లైన్లన్నీ సాఫీగా ముందుకు సాగగా అమ్మవారి దర్శన భాగ్యం లభిస్తోంది. సంతృప్తికరంగా అమ్మవారి దర్శనం లభించడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు మార్గనిర్దేశంతో సెక్టార్ల వారీగా ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవలందిస్తున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## యువ పారిశ్రామికవేత్తలు బలమైన పునాదులను ఏర్పరచుకోవాలి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువపారిశ్రామికవేత్తలు తమ వ్యాపార, వాణిజ్య రంగాల్లో బలమైన పునాదులను ఏర్పరచుకొని ముందుకు సాగినప్పుడు అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారని తులసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ తులసీ రామచంద్రప్రభు అన్నారు. కాకరపర్తి భావనారాయణ పీజీ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో మీట్ ది సీఈవో కార్యక్రమంలో భాగగా తులసీ రామచంద్రప్రభుతో ముఖాముఖీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు, ఉద్యోగులు, సరఫరాదారులు, బ్యాంకర్లు నాలుగు ప్రధాన వాటదారులతో ఏ వ్యాపారమైనా విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రారంభంలో ఎవరూ ఎవరికీ అండగా ఉండరన్నారు.



శ్రమించటం, ప్రతిభకు పదును పెట్టడం, సృజనాత్మకంగా ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే విజయాలు సొంతమవుతాయన్నారు. ఒకసారి విజయం సాధిస్తే అందరూ వారి చుట్టూ తిరుగుతూ అన్ని రకాల సాయాలను అందిస్తారని వివరించారు. యువపారిశ్రామికవేత్తలు నిజాయితీగా అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ముందుకు సాగితే విజయాలు వరించటం తథ్యమన్నారు. వారు సమాజాన్ని తప్పనిసరిగా ప్రభావితం చేయగలరని చెప్పారు. విద్యార్థులు కేవలం ఉపాధి కోసం ఆరాటపడకుండా ఆ అవకాశాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. దానికి అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ సుమారు 16 చిన్న, మధ్యతరహ పరిశ్రమలను నడుపుతూ ఏడాదికి నాలుగు వందల కోట్ల టర్నోవర్ చేస్తున్న రామచంద్రప్రభు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీజి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, ఎంబీఏ విభాగాధిపతి ఏ రవికిరణ్ యుజీ కామర్స్ విభాగాధిపతి ఎన్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ■ కార్పొరేటర్ బుల్లా విజయ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి )ఆదేశాల మేరకు పశ్చిమ లో సురక్షిత త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ అన్నారు. గాయత్రి నగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జోనల్ కమిషనర్ రమ్య కీర్తన ఇతర అధికారులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పూర్ణ గ్లోబల్ స్ట్రాటజీస్, మరియు స్మిత్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుల్లా విజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజన చౌదరి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా సర్వే చేసి సురక్షిత తాగునీటిని అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. పశ్చిమంలో 22 డివిజనన్లు ఉండగా 11 డివిజన్లు కొండ ప్రాంతంలో ఉన్నాయని వారికి అనేక దశాబ్దాలుగా త్రాగునీరు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ముందుకొచ్చారన్నారు. పూర్ణ గ్లోబల్ స్ట్రాటజీస్, స్మిత్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కోయంబత్తూర్ లో విజయవంతమైన ఈ పైలెట్ ప్రాజెక్టును పశ్చిమ ప్రజలకు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరాకు అంతరాయం లేకుండా పశ్చిమ ప్రజలకు 24 గంటలు సురక్షిత మంచినీటిని అందజేయవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా సౌర విద్యుత్తు వినియోగాన్ని విస్తరించడం ద్వారా సామాన్య పౌరులపై కరెంటు చార్జీల భారం తగ్గుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఈ రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించడానికి, మరింత విస్తృతం చేయడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పాతబస్తీని కొత్తగా తయారు చేయడానికి ఆయన కట్టుబడి ఉన్న రన్నారు. జోనల్ కమిషనర్ రమ్య కీర్తన మాట్లాడుతూ పశ్చిమ ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం శాశ్వత పరిష్కారం చూపడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి పైలెట్ ప్రాజెక్టు ను ప్రారంభించడం సంతోషకరమైన విషయం అన్నారు. కోయంబత్తూర్ లో విజయవంతమైన ఈ ప్రాజెక్ట్ పశ్చిమ నియోజకవర్గం లో కూడా పూర్తిస్థాయిలో విజయవంతమవుతుందని తద్వారా రక్షిత తాగునీటిని అందించవచ్చు అన్నారు. గత వారం రోజులు గా చిట్టినగర్ లోని ఫ్రైజర్ పేటలో పైలెట్ ప్రాజెక్టు బృందాలు పరిశీలన చేస్తున్నాయని అన్నారు.మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయి పరిశీలన తర్వాత మరిన్ని వివరాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూర్ణ గ్లోబల్ స్ట్రాటజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామన్ రఘునాథన్, స్మిత్ కంపెనీ ప్రతినిధి దామోదర్, సుజనా ఫౌండేషన్ టెక్నికల్ అడ్వైజర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్ అదాలత్ కార్యక్రమం



**కలువాయి అక్టోబర్ 04 (వార్తాప్రభ)** విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరిగింది.మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు రైతులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా కరెంట్ సమస్యలపై అర్జీలు ఇచ్చారు.మండలంలోని రైతులు ప్రధాన సమస్యగా కలువాయి సబ్ స్టేషన్ ను పొదలకూరు సబ్ డివిజన్ లో ఉంచాలని కోరారు.గత ప్రభుత్వంలో కలువాయి మండలాన్ని గూడూరు సబ్ డివిజన్ కు మార్చారని చెప్పారు.దాని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వినతి పత్రం రూపంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ అధ్యక్షులు శ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆర్థిక కార్యదర్శి రామ్ మోహన్ రావు సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్ స్వతంత్ర సభ్యులు ఈశ్వరమ్మ కలువాయి విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



**చేజర్ల అక్టోబర్ 04 (వార్తాప్రభ)**దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బోడిపాడు గ్రామంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మి అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు.వేదమంత్రాలతో భక్తులు ధాన్యలక్ష్మీ అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం ఇవ్వడం జరిగినది.భక్తులు అందరూ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి రూపాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం జరిగినది.

## ఘనంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు


**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 4(వార్తాప్రభ)**గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు కాకులపాడు బస్టాండ్ వద్ద పార్టీ జెండా



తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు అభిమానులు సమక్షంలో ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి యార్లగడ్డ వెంకట్రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ కాకులపాడు యూనిట్ ఇంచార్జ్ చలసాని శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ తాడంకి స్వామి దాస్, పార్టీ సెక్రటరీ ముదిగిరి వెంకయ్య, జనసేన పార్టీ కార్యదర్శి తోట రంగారావు, తుప్పలపూడి వెంకటేశ్వరరావు, నత్త రాజ్ కుమార్, నత్త కనకారావు, ఎరికిపాటి సుందరం, బేతాళ నవీన్, జనసేన పడకల గోపి, నత్త చిన్న, అబ్రహం, కత్తుల ఎలీషా, మల్లికార్జున్ రావు, ఇతర గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలియచేశారు. చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

## సుహాసనలచే కుంకుమార్చన

**విస్సన్నపేట అక్టోబర్ 04 (వార్తాప్రభ)**స్థానిక మండల కేంద్రంలోని పద్మశాలి స్ట్రీట్ నందు శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సుహాసునులసే కుంకుమార్చన



పూజల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ క్రోధినామ సంవత్సర దక్షిణాయనం శరత్ ఋతువు ఆశ్వయుజ మాసం శుక్లపక్షం విధియ తిథి శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారికి పద్మశాలి సామాజిక వర్గ ఆడపడుచులు కుంకుమార్చన ఘనంగా శాస్త్రవేత్తంగా వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తం లో చీరసారేలతో న భూతో న భవిష్యతి అన్న చందంగా పూజలు నిర్వహించి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి వారి ఆశీస్సులుతో పాటు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్



సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన రాంజానా లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా %-%వైల్డ్%-% అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్ ం స్కర్ట్స్ కాంబినేషన్ తో సోనమ్ ప్రత్యేకతను ఆపాదిస్తోందని పలువురు ప్రశంసించారు.

# త్రిషపైనా ఇలాంటి ఆరోపణ చేసారు: నటి కస్తూరి



నాగ చైతన్యతో సమంత రూత్ ప్రభు విడాకుల విషయంలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం చెలరేగుతోంది. తెలుగు, తమిళ పరిశ్రమల నుంచి స్టార్లు దీనిని ఖండిస్తున్నారు. కొండా వ్యాఖ్యలను నటి కస్తూరి శంకర్ తప్పు పట్టారు. నాగార్జున కుటుంబాన్ని విడాకులకు లింక్ చేస్తూ సురేఖ నిరాధారమైన వాదనలను తెరపైకి తెచ్చారని, ఇది బాధాకరమని కస్తూరి కొట్టిపారేసారు. నటీనటులపై ఇలాంటి నిరాధార ఆరోపణలు కొత్తేమీ కాదని కస్తూరి సూచించారు. గతంలో తమిళనాడు రాజకీయ నాయకుడు నటి త్రిషపైనా తప్పుడు ఆరోపణలు చేసిన సంఘటనను ఆమె గుర్తు చేసుకున్నారు. రాజకీయ నాయకుడు త్రిషను కోరుకుంటే ఆమె నిరాకరించగా.. ఆమె స్థానంలో మరొక నటిని పంపారని వ్యాఖ్యానించినట్టు కస్తూరి గుర్తు చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేస్తోందని కస్తూరి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తిగత లెక్కలు తేల్చుకునేందుకు ప్రభుత్వం ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని ఆమె విమర్శించారు. సమంత - నాగ చైతన్యల విడాకుల వివాదంలోకి రాజకీయాలు ఎలా ప్రవేశించాయో ఈ ఉదంతం స్పష్టంగా చెబుతోంది. మనిషి జీవితం రాజకీయాలతో ముడిపడినది.. రాజకీయాలను విడిగా చూడలేం! అని ఇది గుర్తు చేస్తోంది. ఈ జంట విడిపోవడానికి గల కారణాలు అస్పష్టంగా ఉండటంతో మీడియాలో ఎప్పటికీ ఊహాగానాలు, పుకార్లు షికార్ చేస్తున్నాయి.


# పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభినందన సన్మాన సభ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 (వార్తాప్రభ)** : నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో పిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి నిజామాబాద్ కి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ కు అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ , ఎంపీలు సురేష్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా వృద్ధాశ్రమంలోని మహిళా వృద్ధులకు పోలీసులు అండగా...

## పోలీస్ సేవాదల్ సిబ్బందితో అమ్మవారి దర్శనం చేయించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో అంగరంగ వైభవముగా ప్రారంభమైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో బాగంగా రెండవ రోజు శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సహృదయ భావంతో వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధ మహిళలను కనీసం సంవత్సరానికి ఒక్కసారి అయినా అమ్మవారి దర్శనం చేయించాలనే సదుద్దేశంతో ఆశ్రమంవద్దకు వాహనాలను తీసుకుని వెళ్లి వారిని ఎక్కించుకుని అమ్మవారి గుడిపైకి తీసుకువచ్చి వారిని పోలీస్ సేవాధల్ సిబ్బందితో అమ్మవారి దర్శనం చేయించడం జరిగింది. ఈ విషయంలో సదరు మహిళా వృద్ధులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ బంధువులు, కుటుంబ సభ్యులు ఉండి వృద్ధశ్రమాలలో ఉంటున్న మాకు పెద్ద కొడుకులాగా ముందుండి దసరా సమయంలో మాకు అమ్మవారి దర్శనం కల్పించిన పోలీస్ కమిషనర్ కి మరియు ఆలయ అధికారులకు అభినందనలు తెలియజేసినారు. అదేవిధంగా పోలీస్ సేవలను కొనియాడారు. అనంతరం టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ పర్యవేక్షించారు

# పిచ్చి ఆకుల్లానే ఉంటాయి.. కానీ, పవర్‌ఫుల్.. దెబ్బకు ఆ సమస్యలన్నీ పరార్



బొప్పాయి పండులో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే బొప్పాయిని తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. ముఖ్యంగా బొప్పాయి పండు జీర్ణ ఆరోగ్యానికి ప్రసిద్ధి చెందింది.. బొప్పాయి పండుతోపాటు ఆకులు కూడా ఆరోగ్యానికి చాలామంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకులలో వివిధ ఆరోగ్య సమస్యలతో పోరాడటానికి సహాయపడే అనేక ప్రయోజనకరమైన పోషకాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ విషయాలను తెలుసుకోండి.. ఇటీవలి కాలంలో, బొప్పాయి ఆకు నీరు లేదా దాని రసం దాని అద్భుతమైన ఆరోగ్య లక్షణాల కారణంగా బాగా ప్రాచుర్యం పొందింది. బొప్పాయి ఆకు రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి ఆకు రసం ఆరోగ్యానికి వరమని.. వారానికి 3 సార్లు త్రాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయని పేర్కొంటున్నారు. అవేంటో తెలుసుకోండి.. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : బొప్పాయి ఆకు రసం మలబద్ధకం, ఉబ్బరం లేదా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది, మంటను తగ్గిస్తుంది. ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. డెంగ్యూ చికిత్సలో సహాయం.. డెంగ్యూ జ్వరంతో పోరాడడంలో బొప్పాయి ఆకు నీరు చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ఇది ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది డెంగ్యూ బారిన పడిన వ్యక్తులలో వేగంగా పడిపోతుంది. బొప్పాయి ఆకు రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుందని తేలింది. డెంగ్యూ చికిత్సలో ఇది సహజమైన.. సురక్షితమైన ఎంపిక. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్.. బొప్పాయి ఆకులలో విటమిన్-సి, విటమిన్-ఇ, అనేక ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి కాపాడతాయి. కణాల నష్టాన్ని నివారిస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాపును తగ్గిస్తుంది : బొప్పాయి ఆకుల్లో ఉండే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పి లేదా ఇతర తాపజనక సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. బొప్పాయి ఆకులలో ఉండే ఎసిటోజెనిన్లు కాలేయాన్ని మురికి నుంచి కాపాడతాయి. దాని పని సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఎంత పరిమాణంలో వినియోగించాలి?.. ప్రతి వ్యక్తి వారి పరిస్థితిని బట్టి వారానికి మూడు సార్లు ఒక కప్పు బొప్పాయి ఆకుల రసాన్ని తాగాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.



ఒంగోలు లో జరిగిన ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకార సభ పాల్గొన్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మరియు వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 అధ్యక్షుడు బొట్లా రామారావు – **వార్తా ప్రభ, ఒంగోలు**



ఆంధ్రప్రదేశ్ లిడ్ కాప్ చైర్మన్ గా పిల్లి మాణిక్యాలరావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మరియు ముఖ్య అతిది గా విచ్చేసిన పత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు లు ఇద్దరినీ గజమాల, దుశాలువా తో సత్కరిస్తున్న దళిత నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర చర్మ కారుల సంఘం జాతీయ అధ్యక్షులు పొలిమేర హరి కృష్ణ **వార్తా ప్రభ, గన్నవరం**



మేడ్చల్ కి విచ్చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలికిన దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు **(వార్తా ప్రభ) కీసర, దమ్మాయిగూడ**

# సందర్శకులతో కళ కళ లాడిన శిల్పారామం.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 4 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం






లో శుక్రవారం నుండి సారీస్ అఫ్ ఇండియా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భారత దేశం లో వివిధ రాష్ట్రాలకి చెందిన చేనేత చీరలను సందర్శకులకు అందుబాటులో ఉంచారు. ఉదయం 10 .30 నుండి రాత్రి 8 .00 గంటల వరకు శిల్పారామం ఆవరణలో చేనేత చీరలు పోచంపల్లి,గద్వాల్,కోట, కాశ్మీరీ సిల్క్,బెంగళూరు సిల్క్, జాంధానీ,తస్సార్,మస్లిన్,బెంగాలీ కాటన్ అండ్ సిల్క్,మొదలైనవి అందుబాటులో ఉంటాయి. సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు మూడు రోజుల డివిషనల్ ఫోక్ ఆర్ట్స్ ఫెస్టివల్ ఈరోజు ముగింపు ఉత్సవం నిర్వహించారు. బతుకమ్మ కావేశ్వరి,కరీంనగర్,రవేష్ చెక్క భజన,తాండూర్,కుష్ణాపల్లి కుమార్ లంబాడి నృత్యం, ఆదిలాబాద్,వెంకటేశ్వరా సురభి థియేటర్ శేరిలింగంపల్లి,నల్లమోలు శ్రీలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో "నవ దుర్గ స్తోత్రం" నృత్య రూపకం అలరించింది. శిల్పారామం మహిళా సిబ్బంది సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆటను ఆడారు.

# మద్యం ఆన్ లైన్ ప్రక్రియను సక్రమంగా చేపట్టాలి'

**అనంతపురంఅక్టోబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం విధానాలకనుగుణంగా ఆన్లైన్ మద్యం ప్రక్రియను సక్రమంగా చేపట్టాలని అనంతపురం ఏఈఎస్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఎక్సైజ్ స్టేషన్ను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు.

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 262/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/156, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 17-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 17-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ వరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 17-10-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
03-10-2024

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 263/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/156, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 17-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 17-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ వరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 17-10-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
03-10-2024

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 264/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/156, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 17-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 17-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ వరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 17-10-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
03-10-2024

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
C.I.P. No. 85 OF 2023
M.L. నరశింహారావు ... పిటీషనరు
Vs
G. సంతోష్ కుమార్ వగైరాలు
... రెస్పాండెంట్లు
1. గుడిమెళ్ళ సంతోష్ కుమార్, S/o. చక్రపాణి, 76-8/2-7a, మానవ మందిరం రోడ్డు, భవానీపురం, విజయవాడ - 12.
3. గాదంశెట్టి ప్రవీణ్ కుమార్, S/o. సూర్యనారాయణ, 12-69, ప్లాటు నెం. 103, విశిష్టా ఎంక్లేవ్, కృష్ణనగర్, విజయవాడ.
6. తాండ్ర సుబ్బారావు, తండ్రి : చిన పుల్లయ్య , 21-9-2-13A, హనుమంతరావు వీధి, అయోధ్యనగర్, విజయవాడ-11.
పై నెంబరు క్రెడిటార్ ఐ.పి.లో రెస్పాండెంట్సు 1, 3 మరియు 6 లకు నోటీసు నిమిత్తం ది. 18-10-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంట్సుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు, పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు
**పి. శేషు మోహన్**
పిటీషనరు తరుపున అడ్వకేటు
విజయవాడ.
03-10-2024


**In the Court of the Hon'ble XII Addl. District Judge At Vijayawada**
O.S. No. 57/ 2022
Between :-
Avutupalli Saraswathi Prasuna ... Plaintiff
AND
Kondeti Udaya Kumar & Another ... Defendants
**DEFENDANT NO. 1** :
KONDETI UDAYA KUMAR,
S/o. Late Krishna Murthy,
D.No. 33-14-5/B, 1 Floor,
Kadiyalavari Street,
Seetharama Puram, Vijayawada - 2
పై నెంబరు SUIT లో మీరు Defendant No. 1 అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు కోర్టు సమన్లు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 29-10-2024వ తేదిన వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.
**వాయిదా తేది : 29-10-2024**
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
MATHI SYAM, M.Com., LL.B.,
ADVOCATE
# 30-9-7, AB Homes, FF2,
Namburi Vari Street,
Durga Agraharam, VIJAYAWADA- 2.
Cell : 9297051666
04-10-2024

# కనకదుర్గమ్మకు లక్ష రూపాయల విలువ చేసే వెండి కవచం అందజేసిన పోతన ప్రసాద్ దంపతులు..



**కోడూరు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారికి కోడూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యా పారస్తులు పోతన ప్రసాద్ దంపతులు, వారి కుమారులు కోడళ్ళు సూర్య తేజ, చరణ్ తేజ దంపతులు లక్ష రూపాయల విలువ చేసే వెండి కవచాన్ని శుక్రవారం నాడు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలు పోతన ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బడే ఉమా కోట రాంబాబు, బడే రామ్మోహన్రావు, కోట వెంకటేశ్వరరావు,కోట సుబ్బారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి 30,000 విలువగల ఫ్యాన్స్ అందజేత



**ఆగిరిపల్లి, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి మరియు పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వార్ల ఆలయానికి ఓ భక్తుడు 20 సీలింగ్ ఫ్యాన్ లను వితరణగా అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డి. సురేష్ బాబు తెలిపారు. ఆగిరిపల్లి మండలం తాడేపల్లి చొప్పరమెట్ల గ్రామానికి చెందిన ప్రత్తిపాటి సురేష్ కుమార్, తన తల్లి రత్నకుమారి జ్ఞాపకార్థం సుమారు 30 వేల రూపాయలు విలువ చేసే, క్రాంప్టన్ కంపెనీ కి చెందిన 20 సీలింగ్ ఫ్యాన్ లను అందజేసినట్లు తెలిపారు.సదరు ఫ్యాన్లను ఆలయ ప్రాంగణంలోనీ లక్ష్మీనరసింహస్వామి వార్లకు చెందిన కళ్యాణ మండపంలో భక్తుల సౌకర్యార్థం వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆలయ ఈవో సురేష్ బాబు తెలిపారు.

# దహన సంస్కారాలకు 20,000 ఆర్థిక సహాయం అందించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** దహన సంస్కారాలకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి గన్నవరం ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావు ఆర్థిక సహకారం అందించారు. మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలోని ఇందిరానగర్ లో తాపీ కార్మికుడు కొండ నాగరాజు (35) అనారోగ్యం కారణంగా గురువారం సాయంత్రం మరణించాడు. దహన సంస్కాలకు డబ్బులు లేక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు నూలు నరసింహారావు , కాకాని బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాకాని బాబు, నూలు నరసింహారావు చేతుల మీదుగా శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులకు అందజేశారు.

# గాయత్రి దేవి రూపంలోఅమ్మవారు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** బాపు లపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా వారి ఆల యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రి దేవి రూపంలోఅమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ముందుగా షిరిడి సాయిబాబా వారికి అభిషేకం నిర్వహిం చి గోత్రనామాలతో అమ్మవారికి కుంకు మార్చన నిర్వహించి అష్టోత్తరం జరిపించడం జరిగింది విచ్చేసిన భక్తులకు అర్చకులు శ్రీనివాసరావు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజలలో కోడేబోయినబాబి, రావిఈశ్వర్ రజిని, తవ్వమోహిని, లంక పద్మశ్రీ, ఇండిగోలరజిని, కొనకళ్ళ అన్నపూర్ణ, లంక బేబీ సరోజినీ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి



**కంకిపాడు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని వెంటనే అమలుచేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడింకి నరేష్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో శుక్రవారం కంకిపాడు సెంటర్ లో బిల్డింగ్ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈసందర్భంగా సిపిఎం పార్టీ కంకిపాడు మండలకార్యదర్శి తాడంకి. నరేష్ మాట్లాడుతూ,ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని, జిల్లాలో నిలిపివేసిన ఇసుక క్వారీలు తిరిగి ప్రారంభించాలన్నారు. ఇసుక అందరికి అందుబాటులోకి తేవాలని,అలాగే ఇసుక అందుబాటులో తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు . ఇసుక విషయంలో అవినీతికి తావులేకుండా అందరికి అందుబాటులో తేవాలని, ఇల్లు నిర్మించుకునే పేద మధ్యతరగతి వారికి ఇసుక ఉచితంగా అందించాలని, ఇసుక విషయంలో దళారులు దోపిడీని అరికట్టాలని పేర్కొన్నారు. ఇసుక ప్రకృతి ప్రసాదించిన వనరుకాబట్టి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో సిపిఎంపార్టీ మండలకమిటి సభ్యులు వక్కలగడ్డ. శివశంకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులుమద్దసాని.మాధవ రావు, ఎం. చిన్నకొండయ్య, ఎం. మాల్యాద్రి, వరాలు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఆర్డీవో మల్లిబాబు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కాకినాడ రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో)గా శ్రీపాద మల్లిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం డిప్యూటీ సీఈవోగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ ఆర్డీవోగా నియమితులయ్యారు. మల్లిబాబు శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా, డీఆర్వో డా.డి.తిప్పేనాయక్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవోగా ఎస్.మల్లిబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ మండలాల తహశీల్దార్లుగా,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిగా, పెద్దాపురం ఆర్డీవోగా, సెట్ రాజ్ సీఈవోగా పనిచేసిన అనుభవంతో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కాకినాడ రెవిన్యూ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు,సిబ్బంది, కాకినాడ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ వి సి ఈ కళాశాలలో కృత్రిమ మేధా - చిప్ డిజైన్ పై జాతీయ సదస్సు



**తిరుపతి,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల లోని ఈసీఈ విభాగం మరియు జాతీయ ప్రభుత్వ సంస్థ సర్బ్ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆర్థిక సహకారంతో ఏఐ డ్రైవన్ - విఎల్ఎస్ఐ డిజైన్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్ అనే అంశం లో రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బెంగళూరుకు చెందిన హైపర్ జీబ్రాస్ సంస్థకు చెందిన రీసెర్చ్ కన్సల్టెంట్ డాక్టర్ కే. రవీంద్రనాథ్ విచ్చేశారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి ,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి. శ్రీనివాసులు రెడ్డి, రీసెర్చ్ డీన్ డాక్టర్ సి. చంద్రశేఖర్, సమన్వయకర్తలు డాక్టర్ వి. మధురిమ , డాక్టర్ సి. రాజులు జ్యోతి ప్రజ్వలన గావించి సదస్సును ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కృత్రిమ మేధా అన్ని రంగాలలో ప్రాముఖ్యంగా వినియోగించబడుతుందని అలాగే చిప్ డిజైన్, సిగ్నల్ ప్రాసెసింగ్ రంగాలలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగాలు మెండుగా ఉండనున్నాయని, సంబంధిత సాంకేతిక అంశాలలో పరిజ్ఞానం, అవగాహన వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మరింతగా ఉంటాయని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు ఈ అవకాశాన్ని శుద్ధినియోగం చేసుకోవాలని కృత్రిమ మేధపట్ల అవగాహన తప్పనిసరిగా తెలుసుకోవాలని తెలిపారు . ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి .శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చిప్ డిజైన్ రంగంలో ఏఐ వినియోగం వల్ల చిప్ తయారీ ,టెస్టింగ్ ల వంటి దశల్లో పని మరింత సులువుగా ఉంటుందని తెలిపారు. సమన్వయకర్తలు డాక్టర్ మధురిమ, డాక్టర్ రాజులు సదస్సులో భాగంగా వివిధ అంశాలలో అవగాహన కల్పించడానికి తస్సంబిత రంగాలకు చెందిన నిష్ణాత్తులు రవీంద్రనాథ్, ఎన్విటి ఆచార్యులు డాక్టర్ పి శ్రీహరి, రాధాకృష్ణ, రాజేష్ అవగాహన కల్పిస్తారని వారు తెలిపారు. ఈ సదస్సుకు దాదాపు వివిధ కళాశాల నుండి వందకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

# యార్లగడ్డ జన్మదినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అట్లూరి రాజశేఖర్, కమ్మవారి ఐక్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ ల సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో పండ్లు పంపిణీ చేశారు. యార్లగడ్డ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని రిక్షా కార్మికులు, అనాధలు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వెంకట్రావు సారథ్యంలో గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కేడీసీసీ చైర్మన్గా పనిచేసిన యార్లగడ్డ కేవలం సంవత్సరం న్నరకాలంలోనే కేడీసీసి ని దిగ్విజయంగా నడిపించి దేశంలోనే రెండో స్థానంలోకి తీసుకువెళ్లారని కొనియాడారు. రూ. 4కోట్ల టర్నోవర్ను రూ.9 వేల కోట్లకు చేర్చిన ఘనత యార్లగడ్డకే దక్కిందన్నారు. రైతుబిడ్డగా రైతుల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతికి కృషి చేశారని ప్రశంసించారు. ఎమ్మెల్యేగా తన పదవి కాలంలో గన్నవరంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఇంతకుముందేన్నడూలేనంత ఓట్ల మెజార్టీ సాధించిన వెంకట్రావు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సాధించారని కొనియాడారు. అవినీతి రహిత పాలన అందిస్తూ గన్నవరం ప్రజల ఆశయాల మేరకు పనిచేస్తున్నారని ప్రశంశించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లింగం శ్రీధర్, పొట్లూరి బెనర్జీ, అక్కినేని గోకుల్, జర్నలిస్టులు ధనియాల అప్పారావు, చలమలశెట్టి శ్రీనివాసరావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఇ చైర్మన్ తమ్మిరెడ్డికి రాయపూడి అభినందనలు..



**అవనిగడ్డ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఎంఎస్ఎంఇ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తమ్మిరెడ్డి శివశంకర రావును జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు ఘనంగా సత్కరించారు.పార్టీ నిర్మాణంలో అవిశ్రాంత కృషి చేసిన తమ్మిరెడ్డి శివశంకర రావును రాష్ట్ర చైర్మన్ గా ఎంపిక చేయడం జనసేన పార్టీ కార్యకర్తలకు దక్కిన గౌరవంగా రాయపూడి అభివర్ణించారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో తమ్మిరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని రాయపూడి వేణుగోపాల్ రావు ఆకాంక్షించారు.

# కింగ్ హిల్స్ ట్రావెల్ ప్రారంభం





**కాకినాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** టూరిజం అభివృద్ధికి కింగ్ హిల్స్ ట్రావెల్స్ సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్ నగర్లో కింగ్ హిల్స్ ట్రావెల్స్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బుచ్చిబాబు ప్రారంభించారు. ముందుగా ట్రావెల్స్ కార్యాలయాన్ని బుచ్చిబాబు ప్రారంభించగా అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ మంచి ప్యాకేజీతో యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించి అన్ని ప్రదేశాలను తిలకించేలా ఏర్పాటు చేయాలని సంస్థ యాజమాన్యాన్ని కోరారు. బాదం చైర్మన్ బాదం బాలకృష్ణ కరోనా తర్వాత ప్రజల్లో యాత్రల పట్ల పూర్తి అవగాహన కలిగిందని దానికి అనుగుణంగా సంస్థ యాత్రికులకు మేలైన ప్యాకేజీలను అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సరిపెల్ల వెంకటరాజు, దేవి వర్మ, బాదం కుసుమ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరు,జేసీలను కలిసిన తోట సుధీర్





**కాకినాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నూతన చైర్మన్ గా నియమితులైన తోట సుధీర్ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు షణ్మోహన్, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టరు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ సంతాన లక్ష్మి గా భక్తులకు దర్శనమిచ్చిన బాల త్రిపుర సుందరి అమ్మవారు



**కోడూరు, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు కోడూరు మండలం లింగారెడ్డి పాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ గోకర్ణేశ్వర సమేత బాలా త్రిపుర సుందరి అమ్మవారు శ్రీ సంతాన లక్ష్మీ అమ్మవారిగా దర్శనం ఇచ్చారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన "బూచేపల్లి"



**ఒంగోలు/మార్కాపురం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నేడు ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ బాలమురళీకృష్ణ బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారు శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి నారు బాపన రెడ్డి,జవ్వాజి రంగారెడ్డి,బట్టగిరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా'అఖిలాండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



**వీరులపాడు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో సర్వజ్ఞపీఠంలో యోగి నరేంద్రానంద స్వామీజీ ఆధ్వర్యంలో అఖిలాండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విజయ భూమా నందగిరి స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లి తన బిడ్డలను ఏ విధంగా అయితే కాచి కాపాడుతుందో అమ్మవారు కూడా తన భక్తులను నిత్యం కనికరిస్తూ కాచి కాపాడుతుందని తెలిపారు. అమ్మవారిని నిత్యం పూజించడం వల్ల సకల శుభాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు మండల ఎంపీడీవోగా సుధా ప్రవీణ్



**కోడూరు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సుధా ప్రవీణ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న ఆర్ శ్రీనివాసరావు గురువారం గుంటూరు జిల్లా పెదకాకాని ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. గతంలో కోడూరు మండలంలో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన సుధా ప్రవీణ్ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లి మరల కోడూరు మండలానికి తిరిగి వచ్చారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో నివాస గృహం దగ్ధం





**కోడూరు, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని నక్కవాని దారి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో నివాస గృహం దగ్ధమైంది. గ్రామానికి చెందిన జనసైనికుడు పచ్చ వీరబాబు గృహం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమవుగా అవనిగడ్డ ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. ఫైర్ స్టేషన్ సిబ్బంది రావడంతో పక్కనున్న నివాస గృహాలకు ఎటువంటి ప్రమాదం లేకుండా మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు గేదలు, ద్విచక్ర వాహనం, రెండు సైకిళ్లు తోపాటు సర్టిఫికెట్స్, నివాస డాక్యుమెంట్స్ పూర్తిగా కాలిపోయాయి. సంఘటన తెలుసుకున్న వెంటనే తెల్లవారుజామున జనసేన పార్టీ నాయకులు యర్రం శెట్టి దామోదర్ రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, వరికూటి భాస్కరరావు నక్క వాని దారి వెళ్లి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు.

# పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన ఎంహెచ్ఓ



**కాకినాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి పృథ్వీచరణ్ శుక్రవారం పరిశీలించారు. ఇంటిం టా చెత్త సేకరణ, డ్రెయిన్ల క్లీనింగ్ పనులను పర్యవేక్షించారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? లేదా? అడిగి తెలుసుకున్నారు. నగరంలోని రామకృష్ణారావు పేట, నాయని వారి వీధి, గొలుసువారి వీధి, ఆనందభారతి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ రాంబాబు, శానిటరీ సెక్రటరీ,మేస్త్రీలు పాల్గొన్నారు.

# స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు






**గుడివాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కృష్ణ యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వర రావు గారు విచ్చేసారు. ఆయన ప్రసంగిస్తూ భారత దేశం యొక్క అభివృద్ధి నేటి యువత మీద ఆధారపడి వుందని మరియు అభివృద్ధికోసం యువత సాంకేతికతను బాగా ఉపయోగించుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. అలాగే ఎప్పుడు కూడా మనము పుట్టిన నేలని, త్రాగిన నీళ్ళని, రాష్ట్ర, దేశ సంస్కృతి సంప్రదాయాలను ఎన్నడూ మరువ కూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ ఎల్.ఆర్.కె. ప్రసాద్, మాట్లాడుతూ మార్కెట్లో వున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు ప్రసంగిస్తూ యువతలోని శక్తి యుక్తుల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ ప్రపంచములో అనేక అవకాశాలు ఉన్నాయని అవకాశాలు సాదించడం కోసం పోటీ ప్రపంచముతో పోటీ పడాలని పేర్కొన్నారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ ఎం. రవి సుందర్ 2022-2024 గ్రాడ్యుయేట్స్ డే రిపోర్ట్ సమర్పించారు. శ్రీమతి కె. సుభాషిణి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ అతిరధ మహారదులను వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించారు. శ్రీమతి డి. విమల కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంటు అఫ్ ఎం.ఎస్.సి . కెమిస్ట్రీ ముఖ్య అతిధి శ్రీ ఎం.వి. బసవేశ్వరరావు గార్ని సభకు పరిచయం చేశారు. ప్రతి కోర్స్ లోను మొదటి స్థానం సాదించిన విద్యార్ధిని, విద్యార్థులు ఎం.సి.ఎ. నుంచి సి.హెచ్.సుమశ్రీ, ఎం.బి.ఎ. నుంచి పి.లావణ్య, ఎం.ఎస్.సి. కంప్యూటర్ సైన్సు నుంచి టి.ఎల్.కె. శ్రావ్య, ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ నుంచి జె.వి.మణికంటలకు బంగారు పతకాలను అందజేసారు. ఈ కార్యక్రమానికి శ్రీ వి.నాగేంద్ర కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంటు అఫ్ ఎం.బి.ఎ. వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమములో శ్రీమతి సి.హెచ్. మల్లిక, ఎం.సి.ఎ. విభాగాధిపతి మరియు శ్రీమతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. విభాగాధిపతి, ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. కంప్యూటర్ సైన్సు, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ. అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ అభివృద్ధి.... ప్రజా సమస్యల పరిష్కారానికై....ఇప్పటికి 9సార్లు సీఎం చంద్రబాబును కలిశాను: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ రూరల్ దొండపాడులో..... ప్రజా వేదిక నిర్వహించిన ఎమ్మెల్యే
- అర్జిదారులతో స్వయంగా మాట్లాడుతూ...... వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే రాము...
- పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే.....

**గుడివాడ రూరల్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** రాబోవు ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ.... రోడ్లు, డ్రైనేజీ వసతులను పూర్తిస్థాయిలో కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే రాముకు.... టిడిపి శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సెంటర్లో టిడిపి జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే రాము ప్రజా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రజలతో స్వయంగా మాట్లాడుతూ.... వారి వద్ద నుండి వినతుల అర్జీలను స్వీకరించారు. ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము..... పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తు అర్జీదారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..... గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై.... ఇప్పటికి 9సార్లు సీఎం చంద్రబాబును కలిసినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామంలో.... ప్రతి ఇంటికి స్వయంగా తిరిగిన తనకు ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. సూపర్ 6 పథకాల అమలతో పాటుగా..... రాష్ట్ర అభివృద్ధి.... ప్రజల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి



చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, సర్పంచ్ చోరగుడి సురేఖ,టిడిపి నాయకులు ముసునూరు రాజేంద్రప్రసాద్, అడుసుమిల్లి వెంకటరత్నం, లింగమనేని వీర బసవయ్య, నుతక్కి కుటుంబరావు, మెరుగుమాల శ్రీనివాసరావు, చోరగుడి బుజ్జి బాబు, గుడివాడ శ్రీను, చోరగుడి రాజారావు, ముక్తినేని వెంకటేశ్వరరావు, లింగం శివరావు, మేడేపల్లి భూషణం, చేకూరు జగన్మోహన్రావు, పెద్దు శ్రీకాంత్, కొడాలి రామరాజు జనసేన నాయకుడు బాబ్జి, బడుగు రాము, కటారి శ్రీను ,పవన్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ రూరల్ మండలం దొండపాడులో....రూ.42 లక్షల నిధులతో....
11 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే....
- దొండపాడు ప్రధాన రహదారి అభివృద్ధికి రూ. 40 లక్షల నిధులు మంజూరైనట్లు వెల్లడించిన ఎమ్మెల్యే....
- ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్నా సరే.... గుడివాడ అభివృద్ధికి నిధులు సాధించి వస్తున్నా...



**గుడివాడ రూరల్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని...... రాబోవు రోజుల్లో మారుమూల గ్రామాల్లో సైతం రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే రాము శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్జిఎస్ విధులు రూ.42.75 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి..... ఎమ్మెల్యే రాము శంకుస్థాపనలు చేశారు. పూర్తి నాణ్యతతో త్వరగతిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని..... అధికారులకు ఎమ్మెల్యే రాము ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... చైతన్య వంతమైన దొండపాడు గ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు... నేడు జరుగుతున్న అభివృద్ధి పనులకు తోడు.... గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధికి 40 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి..... అవకాశం ఉన్న ప్రతి శాఖలో నిధులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్నా సరే.... గుడివాడ అభివృద్ధికి నిధులు సాధించుకు వస్తున్నానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన అధ్వాన పరిస్థితిలే ఉన్నాయని.....గ్రామాలను ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎండిఓ విష్ణు ప్రసాద్, సర్పంచ్ చోరగుడి సురేఖ, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు ముసునూరు రాజేంద్రప్రసాద్, అడుసుమిల్లి వెంకట రత్నం, లింగమనేని వీర బసవయ్య, నుతక్కి కుటుంబరావు, మెరుగుమాల శ్రీనివాసరావు, చోరగుడి బుజ్జి బాబు, గుడివాడ శ్రీను, చోరగుడి రాజారావు, ముక్తినేని వెంకటేశ్వరరావు, లింగం శివరావు, మేడేపల్లి భూషణం, జనసేన నాయకుడు బాబ్జి, బడుగు రాము, కటారి శ్రీను ,పవన్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు




**గుడివాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్ మరియు ప్రభుత్వ ITI కళాశాల, గుడివాడ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.04.10.2024 శుక్రవారం నాడు గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్ మరియు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా తెలియజేసారు. నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ ఎస్. జయరాజు మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి గారు మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళుతుంది అని తెలిపారు. ఈ జాబ్ మేళా లో టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, బి న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, అపెక్స్ అడ్వాన్స్డ్ జియో స్పెటికాల్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటో మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 65 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 10 ఎంపిక కాగా మిగిలిన వారిలో 28 మంది Shortlisted అయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్. గౌరీమణి, ఎస్. జయరాజు, ఎన్. సి. ఎస్ అధికారి, కళాశాల టి ఓ లు జయరాం, ఆనంద వేణుగోపాల్ , కళాశాల సూపరెంటెంట్ శ్రీనివాస రావు APSSDC సంస్థ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ ఉమెన్స్ కాలేజీలో వనం మనం ప్రోగ్రాం



**గుడివాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఈరోజు లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో కేటీఆర్ ఉమెన్స్ కాలేజీలో వనం మనం ప్రోగ్రాం లో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్క అందజేయడం జరిగింది మరియు కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగినది. కార్యక్రమంలోజిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ గద్దె శేషగిరిగారు సెక్రెటరీ In.ch శ్రీనివాస్ రెడ్డి In N.vvs ప్రసాద్. కేటీఆర్ ఉమెన్స్ కాలేజీ సెక్రెటరీ పర్వతనేని నిర్మల Rc. ఉప్పద్రుష్ట రాంబాబు. Zc. విశ్వంశెట్టి కిషోర్. ప్రగతి అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు. సెక్రెటరీ అన్ని నవీన్. జిల్లా నాయకులు సనక సుబ్బారావు. మనోజ్ కుమార్ జైన్. రామదేని వేణుబాబు. మల్లంపల్లి వెంకట్రావు. వై విజయ భాస్కర్ రావు. పామర్తి కేశవరావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు నిమ్మగడ్డ శివ శంకర్. నవత సతీష్. ఉప్పలపాటి సతీష్. వై వి కృష్ణారావు. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో..... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే....



**గుడివాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం చిన్న శివాలయంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే రాముకు పూర్ణకుంభంతో దేవాదాయ శాఖ అధికారులు.... వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పట్టు వస్త్రాలను సరస్సుపై ఉంచుకొని..... ప్రదక్షణలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా..... దేవస్థాన సాంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు సత్కరించారు. ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముగం, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహనరావు ,పెద్దు వీరభద్రరావు, యక్కలి మణిదీప్,పెద్దు శ్రీకాంత్, అడుసుమిల్లి శ్రీనివాస్, చింతపల్లి ప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# హనుమాన్ జంక్షన్ లో డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే యార్లగడ్డ 50 వ జన్మదిన వేడుకలు

- మల్లవల్లి దశ దిశ మారుస్తా : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు 50 వ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్ లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా గన్నవరం నుండి రాలీ తో హనుమాన్ జంక్షన్ c ఈ సెంటర్ కు చేరుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ ముందుగా శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విజయవాడ రోడ్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో 50 కిలోల కేక్ ను అభిమానుల హర్షధ్వానాల మధ్య కట్ చేశారు. పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు. మండలంలోని వివిధ గ్రామాలనుంచి అభిమానులు తరలివచ్చి బొకే లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ ప్రశంసించారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని అన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడ దశ దిశ మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, కాకాని బాబు , ఆళ్ల గోపాలకృష్ణ, వీరమాచినేని సత్యప్రసాద్ , వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావర ప్రసాద్ , వేగిరెడ్డి పాపారావు , ముల్పూరి సాయి కళ్యాణి, చిన్నాల చిన్నా ,దుట్టా శివాన్నారాయణ, లింగం శ్రీధర్ , చిరుమామిళ్ళ సూర్యం, అట్లూరి శ్రీనివాస్ , వాణి అవిర్నేని సోమయ్య , కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల అంజిబాబు, వరిగంజీ కిషోర్, గార్లపాటి రాజేశ్వరరావు, కర్రా ప్రసాద్ ఫాల్ , కడవకొల్లు రాజేష్ , తాడిశెట్టి శ్రీను, లంక శివ, ప్రత్తిపాటి ప్రమిలారాణి, వీర మహిళలు శింగవరపు సూర్యావతి, మాద్దా జయరాణి తదితరులు పాల్గొన్నారు.

# పల్లా శ్రీనివాసరావు ను సన్మానించిన బూరుసు శివ



**మంగళగిరి,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి టి ఎన్ టి యు సి విస్తృత సాయి సమావేశం శుక్రవారం జరిగింది. రాష్ట్రస్థాయి టి ఎన్ టి యు సి విస్తృత సాయి సమావేశం స్టేట్ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురా మరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు విచ్చేశారు.ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు బూరుసు శివ మరియు కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాసరావు కు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్,ఎన్టీఆర్ జిల్లా నాయకులు పాలం సుబ్బారావు,వేముల జోజి బాబు తదితర టిఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188